క్లుప్తంగా

పరామర్శ

ములుగు రూరల్ : మల్లంపల్లి మండలకేంద్రానికి చెందిన అజ్మీరా దులమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పరామర్శించారు. సోమవారం దులమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్, గూడెపు రాకేష్, నాయకులు ఉన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



చిట్యాల : మండలంలోని నవాబుపేటలో సింగల్ ఫేస్ 25 కేవీ రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ట్రాన్స్ కో ఏఈ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అధిక లోడు సమస్య కారణంగా సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది చంద్రమౌళి, సురేందర్, గ్రామస్తులు కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

‘మా భూమి’ రథయాత్రకు తరలిన నాయకులు



టేకుమట్ల : ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీల రాజ్య స్థాపనకై చేపట్టిన లక్ష కిలో మీటర్ల ‘మా భూమి’ రథయాత్రకు మండలంలోని పలు గ్రామాల నుంచి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం తరలి వెళ్లారు. దాసారపు భాస్కర్, ఆకినపల్లి శ్యామ్, దాసారపు కళాధర్, వర్ధన్, సురేందర్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

విజయవంతం చేయాలి



కాళేశ్వరం : బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుట్ట మధుకర్ ఆదేశాలతో ఈనెల 27న వరంగల్ జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం వాల్‌రైటింగ్స్ ప్రకటనలు ముమ్మరం చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు తెలిపారు. సోమవారం ఆయన మహదేవపూర్ మండల కేంద్రంలో వాల్ రైటింగ్స్ వేయించి, ప్రతీ ఒక్కరు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు రెవెల్లి రాజశేఖర్, మల్లేష్, పోత మొగిలి, జాగృతి మహేష్ ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకుల వాగ్వాదం

కాటారం : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో సోమవారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల నాయకులు పరస్పర విమర్శలు చేసుకున్నారు. వివాదం ముదిరేలా ఉండటంతో పోలీసులు ఇరు పార్టీల నాయకులను సముదాయించారు.

గ్రాడ్యుయేషన్ డే

కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం రాత్రి వార్షికోత్సవ, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. యూకేజీ వి ద్యార్థులు ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలు , విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థ ల అధినేత జనగామ కరుణాకర్‌రావు, కరస్పా ండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషి త, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ‘భూభారతి’



రేగొండ : రాష్ట్రంలోని వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, భూలావాదేవిలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా తీసుకొస్తున్న భూభారతి పోర్టల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రేగొండ, చిన్నకోడెపాక రైతువేదికలలో అధికారులు, రైతులు వీక్షించారు. జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, ఏడీఏ రమేష్, మండల వ్యవసాయ అధికారులు పెద్ది వాసుదేవారెడ్డి, సారయ్య, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



గోవిందరావుపేట: చల్వాయిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



ఎస్ఎస్‌తాడ్వాయి: వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఏటూరునాగారం: అంబేడ్కర్ జయంతి వేడుకలో అధికారులు



రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు అంబేడ్కర్ అడుగు జాడల్లో పయనించాలన్నారు. ఆయన ఆశయాల సాధనకోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని తెలిపారు. అంబేడ్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, దళిత సంఘాలు, నేతకాని, గిరిజన సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ములుగు రూరల్: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ఏటూరునాగారం: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎస్ఎస్‌తాడ్వాయి:తహసీల్దార్ కార్యాలయంలో..



వెంకటాపురం(కె): అంబేడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ములుగు రూరల్: నివాళులర్పిస్తున్న గిరిజన యూనివర్శిటీ వీసీ వైఎల్ శ్రీనివాస్



ములుగు: అంబేడ్కర్ చిత్రపటానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ డాక్టర్ శబరీష్



ములుగు: నినాదం చేస్తున్న ధనసరి సూర్య



ములుగు రూరల్: సర్వాపూర్‌లో..



ఎస్ఎస్‌తాడ్వాయిలో.. ఎంఎస్పీ నాయకులు



వెంకటాపురం(ఎం): నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



గోవిందరావుపేట: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



ములుగు: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



గోవిందరావుపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..



ములుగు: నివాళుర్పిస్తున్న గిరిజన నాయకులు

పంట నష్టపరిహారం చెల్లించాలి

● సీపీఐ మండల కార్యదర్శి రమేశ్

ఏటూరునాగారం : వడగండ్ల వర్షంతో నేలవాలిన వరి పంట రైతులకు ప్రభుత్వం సర్వే చేయించి నష్ట పరిహారం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి చిటమట రమేశ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో వరిపైరును వారు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నేల వాలిందని వడగండ్ల వర్షానికి ధాన్యం రాలిపోయిందని తెలిపారు. వరి పొలాలు పూర్తిగా నీళ్లల్లో మునిగిపోయాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని రమేష్ వివరించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బాలోజు రమేష్, నాయిని కృష్ణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



వరి పైరును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



అయ్యప్ప ఆలయంలో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

ఏటూరునాగారం : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన పూజలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం శాంతిమంత్ర పఠనం, గోపూజ, మహాగణపతి పూజ, పుణ్యాహావాచనం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అనంతరం జలాధివాసము, మహిళలచే సామూహిక కుంకుమార్చన తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వేదపండితులు భద్రకాళి పూజారి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

● మంత్రి సీతక్క

మంగపేట : వడగండ్ల వానతో పంట నష్టపోయి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న రైతు కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. అకాల వర్షాల కారణంగా పంటలు నష్ట పోయిన రైతులు ఆందోళన చెందొద్దని మంత్రి పేర్కొన్నారు. మండలంలోని మల్లూరు పంచాయతీ పరిధిలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు వడగండ్లకు వరి పంట చేతిరాకుండా పోవడంతో తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. చికిత్స పొందుతున్న నర్సింహారావు ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పంచాయతీరాజ్ మంత్రి సీతక్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత రైతు నర్సింహారావును పరామర్శించి వైద్య ఖర్చులకు తనవంతు సాయంగా రూ.20,000 అందించి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. రైతు మృతి చెందిన విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించి స్థానిక తహసీల్దార్ రవీందర్‌ను ఆస్పత్రికి పంపించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు.

రజతోత్సవ సభ పోస్టర్ల ఆవిష్కరణ

చిట్యాల : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27 తలపెట్టిన చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కొత్తూరి రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్‌రావు, ఏరుకొండ రాజేందర్ గౌడ్, నాయకులు బైరం భద్రయ్య, పాండ్రాల వీరస్వామి, దామెర రాజు, వేనవంక శ్రీదేవి, చిదిరాల సరోజన, మేడిపల్లి శ్రీనివాస్, లింగారెడ్డి, కట్కూరి రాజేందర్, కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైకుంఠ రథాలకు రక్షణ కరువు!

● తుప్పుపడుతున్న వాహనాలు
● వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్న స్థానికులు


కన్నాయిగూడెం : మండలంలోని బుట్టాయిగూడెం , ముప్పనపల్లి గ్రామ పంచాయతీల్లో గత ప్రభుత్వం మృతదేహాలను చితి వరకు తీసుకు వెళ్లేందుకు పంచాయతీ నిధులతో వైకుంఠ రథాలను ఏర్పాటు చేసింది. కాగా వాటి నిర్వహణను అధికారులు గాలికి వదిలేశారు. ఎవరు పట్టించుకోకపోవడంతో రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్లు తయారైంది. దీంతో వైకుంఠ రథాలు ఎండకు ఉండుతూ, వానకు తడుస్తూ, తుప్పుపట్టి గ్రామ పంచాయతీల్లో పనికి రాకుండా పోతున్నాయి.

బాధ్యత మరిచిన అధికారులు..

పార్థివదేహాలను చితివరకు తీసుకుపోవడానికి పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలని గత ప్రభుత్వం ముందు చూపుతో వైకుంఠ రథాలను ఏర్పాటు చేసింది. కన్నాయిగూడెంలో 11 గ్రామాల్లోని బుట్టాయిగూడెం, ముప్పనపల్లి పంచాయతీలకు నిధులను వెచ్చించి కొనుగోలు చేసిన రథాల నిర్వహణను పంచాయతీ అధికారులకు అప్పగించింది. రక్షణ కల్పించాల్సిన అధికారులు బాధ్యత మరిచి గాలికి వదిలేశారు. దీంతో లక్షల నిధులతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాలు నిరుపయోగంగా మారుతున్నాయి.

ఎండకు ఎండుతూ..వానకు తడుస్తూ..

బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పనికి రాకుండా పోతున్నాయి. ఎన్నో ఏళ్లు నాణ్యతగా ఉండాల్సిన రథాలు మూణ్నాలకే పాడై పోతున్నాయి. పంచాయతీ అధికారులు చొరవ తీసుకోని రక్షణ కల్పించాలి.



బుట్టాయిగూడెంలో నిరుపయోగంగా ఉన్న వైకుంఠ రథం

ప్రజాధనం వృథా అవుతుంది



గత ప్రభుత్వం వైకుంఠ రథాలను అధికారులు మంజూరు చేశారు. ఎన్నో నిధులతో కొనుగోలు చేసిన వాటిని ఇలా గాలికి వదిలేయడం బాధాకరం. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ప్రజాధనం వృథా అవుతుంది.

– కాటం రెడ్డి, మండల యువకుడు

రక్షణ చర్యలు తీసుకుంటాం..

మండలంలోని బుట్టాయిగూడెం, ముప్పనపల్లి గ్రామ పంచాయతీలకు వైకుంఠ రథాలు ఉన్నాయి. వాటిని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేశాం. అవసరం ఉన్నవారికి ఇవ్వడం జరుగుతుంది. ఎండకు, వానకు తడవకుండా వాటికి రక్షణ చర్యలు తీసుకుంటాం.

– అనిత, ఎంపీడీఓ,కన్నాయిగూడెం

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

ఆత్మకూరు : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో సరస్వతి గ్రామైక్య సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆత్మకూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమలాపురం రమేశ్, ఏఎంసీ చైర్ పర్సన్ బీరం సునంద, పూజారి ప్రవంతి, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, బోరిగం స్వామి ఉన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

వాజేడు : మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యాలం హనుమంత రావు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. వైద్య చికిత్స అందించేందుకు ఇప్పటికే రూ.10లక్షల వరకు కుటుంబ సభ్యులు అప్పులు చేసి చికిత్స చేయించారు. వైద్యం కోసం ఇంకా రూ.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఆపన్న హస్తం కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న నాగారం గ్రామస్తులు రూ.55వేలు వసూలు చేసు హనుమంతరావు భార్యకు అందించారు. ప్రస్తుతం హనుమంత రావు వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని మనసున్న దాతలు తమ తండ్రిని బతికించడానికి ఆర్థిక సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



నగదు అందజేస్తున్న గ్రామస్తులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మంగపేట : మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2009–10లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు(ఎంఈఓ) పొదెం మేనక, సురేందర్, రవీందర్, జ్యోతి, శ్రీనివాస్, పుష్పనీల, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.